క్లుప్తంగా

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చిట్యాల : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 68 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం చిట్యాలలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేస్తారని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ కోరారు. స్థానిక పద్మశాలీ భవనంలో సోమవారం జరిగిన బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10 నుంచి 25 వరకు జరిగే శక్తి కేంద్రాల సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనుగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు నకిరేకంటి మొగిలయ్య, చేపూరి రవీందర్, మండల వెంకన్న, గుడుగుంట్ల సాయన్న, జిల్లా డాకయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

చండూరు : నర్సరీల్లో మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం వహించొద్దని, జూన్ నెల వరకు మొక్కలు నాటేవిధంగా చర్యలు తీసుకోవాలని చండూరు ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ సిబ్బందికి సూచించారు. ఇడికూడ, బంగారిగడ్డ, గొల్లగూడెం గ్రామాల్లో నర్సరీలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీల్లో నిర్వాహకులు మొక్కలకు నిత్యం నీరు పోసేలా కార్యదర్శులు చొరవ చూపాలన్నారు.

స్వామివారికి కవచం, మకర తోరణం బహూకరణ



కవచం, తోరణం బహూకరిస్తున్న దాతలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో స్వామివారికి సిలివేరు పెద్దయ్య, బొడ్డు శ్రీను సోమవారం పంచలోహ కవచం, మకర తోరణం బహూకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లా యాదయ్య, పానుగోటి విజయరామారావు, అర్చకులు ఎల్‌వీ.శర్మ, పగడాల రఘు, బండి కిశోర్, బోయపల్లి శ్రీరాములు, పగడాల శ్రీశైలం, చెరుకు శ్రీరామ్, ఐతగోని లోకేష్, పగడాల అంజి, వెంకటయ్య, అంజి పాల్గొన్నారు.

ఉద్యమకారులతో చకిలం భేటీ

రామగిరి(నల్లగొండ) : బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ చకిలం అనిల్‌కుమార్ సోమవారం తిప్పర్తి మండలం కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సిరిసవాడ సైదులు, జాకటి ఆనంద్, గుండు శ్రీను, మేడి విజయ్, మన్నెం మల్లేష్, మధు, లవిశెట్టి రవి, కన్నెబోయిన లింగస్వామి, నకిరేకంటి సైదులు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు స్వాగతం

నకిరేకల్ : బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల స్వరాజ్య స్థాపనకు దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ చేపట్టిన స్వరాజ్ పాదయాత్ర సోమవారం నకిరేకల్‌కు చేరుకుంది. మండలంలోని కడపర్తి, మర్రూరు గ్రామాల మీదుగా యాత్ర సాగింది. ఆయా గ్రామాల్లో డీఎస్పీ జెండాలను విశారదన్ మహారాజ్ ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు సైదులు, నాయకులు వెంకన్న, రవీందర్, యాదగిరి, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : మండలంలోని దోమలపల్లికి చెందిన విబూది అండాలు తలలో రక్తం గడ్డ కట్టడంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజుయాదవ్ సోమవారం అండాలు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20వేల ఆర్థిక సాయం అందజేశారు.

నకిరేకల్ : మండల పరిధిలోని మండలాపురం గ్రామంలో పలువురికి బీఆర్ఎస్ జిల్లా నేత బచ్చుపల్లి గంగాధర్‌రావు రూ.17,000 ఆర్థిక సహాయం అందజేశారు. పోరెడ్డి కరుణాకర్‌కు రూ.5వేలు, తీగల మరియమ్మకు రూ.3వేలు తీగల సైదమ్మకు రూ.3వేలు, వల్లదాస్ కిష్టమ్మకు రూ.3వేలు, తీగల శ్రీనుకు రూ.3వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దండి రఘు, సాయి, రాజు, అనిల్, బాబు, శంకర్, చంటి మహేష్, తేజ, ఆనంద్, రాజు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



నగదు అందజేస్తున్న గంగాధర్‌రావు

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు

- భయాందోళనలో ప్రజలు
- మృత్యువాత పడుతున్న జీవాలు
- స్పందించని అధికారులు

మర్రిగూడ : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు సరైన రక్షణ వలయాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలకు గురై జీవాలు మృత్యువాత పడుతున్నాయి. జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల పక్కనుంచి పాదచారులు, వాహనదారులు వెళ్లాలంటే జంకుతున్నారు. మర్రిగూడ మండలంలోని కుదభాక్షపల్లి, శివన్నగూడ, దామెరభీమనపల్లి, మర్రిగూడ గ్రామాల్లో నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 900కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. అందులో శివన్నగూడ బస్టాండ్ ఆవరణలోని ట్రాన్స్‌ఫార్మర్, హైస్కూల్ ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు జనావాసాల మధ్య ఉండడంతో ప్రయాణికులు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్లను



శివన్నగూడ బస్టాండ్ ఆవరణలోని ట్రాన్స్‌ఫార్మర్

మరొక ప్రాంతానికి తరలించి ప్రజలకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. జనావాసాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను ఇతర ప్రాంతాలకు మార్చాలని, ఇతర ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా అలసత్వం వహిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు సకాలంలో అందని పరిహారం

గ్రామాలు, వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు



కమ్మగూడలో విద్యుదాఘాతంతో మృతిచెందిన ఎద్దు (ఫైల్)

చేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు అక్కడక్కడ రక్షణ వలయాలు లేవు. రోడ్డుకు సమీపంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ వలయాలు ఏర్పాటు చేయకపోవడంతో కొండూరు, మర్రిగూడ, కమ్మగూడ, లెంకలపల్లి గ్రామాల్లో పాడి గేదెలు, ఎద్దులు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డాయి. తమకు విద్యుత్ శాఖ నుంచి అందాల్సిన పరిహారం కూడా సకాలంలో అందడంలేదని రైతులు వాపోతున్నారు.

స్కూల్‌కు దూరంగా ఏర్పాటు చేయాలి



పాఠశాల గేటు ఎదుట ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పాఠశాలకు దూరంగా ఏర్పాటు చేయాలి. ట్రాన్స్‌ఫార్మర్ ప్రహరీ సమీపంలో ఉండడంతో మేము స్కూలు వెళ్లి వచ్చేటప్పుడు భయం వేస్తోంది. స్కూల్ దగ్గరి నుంచి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి.

– ఉరిపక్క సిద్ధు, 10వ తరగతి విద్యార్థి

పలుమార్లు వినతులు ఇచ్చాం

ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాలంటూ ముగ్గురు ఎంపీడీఓలకు పలుమార్లు వినతిపత్రాలు అందించాం. బస్టాండ్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మారుస్తున్నామని అధికారులు చెబుతున్నారు. హైస్కూల్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా మార్చి విద్యార్థులకు అపాయం కలగకుండా చూడాలి.

– చిట్యాల సబిత, సర్పంచ్, శివన్నగూడ

పది రోజుల్లో పూర్తి చేస్తాం



శివన్నగూడ బస్టాండ్ వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. మరో పది రోజుల్లో అక్కడి నుంచి మరో ప్రాంతానికి ట్రాన్స్‌ఫార్మర్‌ను మారుస్తాం. హైస్కూల్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చేందుకు నిధులు రావాల్సి ఉంది.

– రాజేష్, విద్యుత్ ఏఈ

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం

నకిరేకల్ : రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాను సోమవారం వారు ఎగురవేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర ప్రచార కరపత్రాన్ని విడుదల చేసి పట్టణంలో ర్యాలీగా వెళుతూ ప్రజలకు అందజేశారు. అనంతరం స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోందని, ఈ పాలనకు ప్రజల చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు ప్రతి పల్లెలో పర్యటించి ప్రచార కరపత్రాలను ప్రతి ఇంటికి చేరవేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధులు దుబ్బాక నర్సింహారెడ్డి, సుంకరబోయిన నర్సింహయాదవ్, యాసా కరుణాకర్ రెడ్డి, నాయకులు జటంగి వెంకటనర్సయ్య, లింగాల వెంకన్న, రాచకొండ లింగయ్య, మహిందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, కోట పుల్లయ్య, కొత్తపల్లి సైదులు, ఆవుల శ్రీను, బొడ్డుపల్లి సైదులు, ముక్కాముల శేఖర్, తిరుమలేష్, ప్రసాద్ రవి పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

నల్లగొండ : అదానీ కంపెనీకి ఎల్ఐసీని కట్టబెట్టే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలో ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌గౌడ్, తండు సైదులుగౌడ్ మాట్లాడుతూ ఎల్ఐసీ ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసుకున్న సంస్థ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మట్టయ్య, మాజీ సర్పంచ్ కుక్కల సాలయ్య, నర్సింగ్ మురళి, కనగల్లు ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గాని నరేష్, బత్తుల సోమరాజు, సైదులు, గుండు సంతోష్, విజయ్, రాజు, నందు, మహమ్మద్ అలీ, మునుగోటి యాదయ్య, కేశవులు, చెరుపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్‌లో ర్యాలీలో పాల్గొన్న చెరుకు సుధాకర్, కొండేటి మల్లయ్య తదితరులు



నల్లగొండ ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

విస్తరణ పనులు వేగవంతం చేయాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలో రూ.26 కోట్ల వ్యయంతో జరుగుతున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, డ్రెయినేజీ పనులను వేగవంతం చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదేశించారు. పట్టణంలో జరుగుతున్న విస్తరణ పనులను సోమవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. రోడ్డువెంట పర్యటిస్తూ దుకాణదారుల, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విస్తరణ పనులు జరుగుతున్నందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కమిషనర్ బాలాజీ, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు మాద నగేష్, చౌగోని లక్ష్మీనారాయణ, సామ శ్రీనివాస్‌రెడ్డి, నడికుడి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేసిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి : మండలంలోని మాండ్ర గ్రామానికి



నకిరేకల్ : రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చెందిన కుమ్మరికుంట్ల యాదమ్మ ఆస్పత్రి ఖర్చులకు మంజూరైన రూ.2లక్షల 50 వేల ఎల్‌ఓసీని సోమవారం నార్కట్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లెబోయిన సైదులు, కుమ్మరికుంట్ల శంకరయ్య, మేడి స్వామి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

లింగమంతుల జాతరలో భక్తుల సందడి

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలో మర్రిగూడ గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర ఆదివారం రాత్రి వైభవంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సంప్రదాయం ప్రకారం డోలు వాయించి జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. సోమవారం బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. మంగళవారం జాతర ముగియనుంది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వట్టిపల్లి శ్రీనివాస్, ఊట్కూరు వెంకట్‌రెడ్డి, దోనాల నాగార్జున్‌రెడ్డి, మెండె చంద్రశేఖర్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, పద్మ, కిరణ్, సత్యనారాయణ



బోనాలు తీసుకొస్తున్న భక్తులు

తదితరులు పాల్గొన్నారు.

జాతరలో పాల్గొన్న గుమ్మల మోహన్‌రెడ్డి

మర్రిగూడ బైపాస్ వద్ద లింగమంతుల స్వామి జాతరలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల



పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి

మోహన్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. మధుయాదవ్, లింగయ్యయాదవ్, సాయి, సత్తయ్య, బాలయ్య, మహేందర్, ప్రసాద్, గురిజ వెంకన్న, సైదులుగౌడ్, గణేశ్ పాల్గొన్నారు.

సర్పంచే సఫాయిగా మారి..

మునుగోడు: గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేసే వారు లేకపోవడంతో సర్పంచే సఫాయి (పారిశుద్ధ్య కార్మికుడు)గా మారి మురుగు కాల్వలు శుభ్రం చేశాడు. మునుగోడు మండలం రావిగూడెంలో పారిశుద్ధ్య పనులు చేసే ఇద్దరు కార్మికులు తమకు ప్రతి నెలా వేతనాలు అందక



ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలో చెత్త సేకరిస్తున్న సర్పంచ్ సత్యం

తమ కుటుంబాలను పోషించుకోలేకపోతున్నామని విధులకు రాజీనామా చేశారు. దీంతో నూతన కార్మికుల కోసం సర్పంచ్ గుర్రం సత్యంతో పాటు పాలకవర్గ సభ్యులు ప్రయత్నించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో ఆ గ్రామ సర్పంచ్ సత్యం పారిశుద్ధ్య కార్మికుడిగా మారి ఉదయాన్నే నల్లా నీరు సరఫరా చేయడంతో పాటు ట్రాక్టర్ నడుపుతూ ఇళ్లలోని చెత్తను సేకరించడం ఇతర పనులు చేస్తున్నాడు. ప్రభుత్వం ప్రతినెలా తమ గ్రామానికి ఇవ్వాల్సిన రూ.89వేల నిధులు నాలుగైదు నెలలకు ఒకసారి అందులో సగం డబ్బులు మాత్రమే జమ చేస్తుండడంతో సకాలంలో వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని, దీంతో కార్మికులు పనులకు రాకపోవడంతో గ్రామంలో రోజువారి పనులు తానే చేస్తున్నానని సర్పంచ్ సత్యం చెబుతున్నారు.

పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాలకుర్తి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్న నాయకులకు మద్దతుగా మండలంలోని వట్టిపల్లిలో పాదయాత్ర పోస్టర్‌ను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య సోమవారం ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని కోరారు. కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో వట్టిపల్లి హన్మంతు, మంజుల, యాదయ్య, ముత్తమ్మ, ఎడ్ల నరసింహ, ఎడ్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రమబద్ధీకరణ చేస్తామనడం హర్షణీయం

చిట్యాల : ఆర్జేడీ కాంట్రాక్ట్ అధ్యాపకులను ఏప్రిల్ నెలలో క్రమబద్ధీకరణ చేస్తామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షణీయమని ఆర్జేడీ(రికగ్నైజ్డ్ జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు) కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాదె వెంకన్న సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. సీఎం నిర్ణయంతో పదకొండు వేల మంది కాంట్రాక్టు అధ్యాపకులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు.

భాషా పండిట్లకు పదోన్నతులు కల్పించాలి

నల్లగొండ : తమ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించాలని భాషా పండిట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆరు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న భాషా పండిట్లు సోమవారం జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట పండిట్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగుతున్న బదిలీ ప్రక్రియలోనే తమకూ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాషా పండిట్ల ఐక్యవేదిక జిల్లా నాయకులు డాక్టర్ సత్యనారాయణ గాదె, వహీద్ అలీ, రాములు, రాంబాయి, వెంకటేశ్వర్లు, ప్రవీణ, మీనయ్య, ప్రవీణ్, రామ్మోహన్, రాజేందర్, జె.రాములు లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్

ఎంజీయూ(నల్లగొండ రూరల్) : ఫార్మా రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మా రంగం అనేకమందికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయిలో ఉందన్నారు. కరోనా వ్యాక్సిన్ కనిపెట్టి మన దేశ శక్తిని ప్రపంచానికి చాటామన్నారు. విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు పరిశోధనల్లో చక్కటి ప్రతిభ కనబరిచి దేశానికి ఖ్యాతి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎన్ గ్రూప్ కంపెనీ రూ 5లక్షల విరాళాన్ని రసాయన శాస్త్రం పరిశోధనలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ గోపాల్‌రెడ్డి, రిజిస్ట్రార్ కృష్ణారావు, వసంత, ప్రశాంతి, రమేష్, కళ్యాని, జ్యోతి, శంకరాచారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై కఠిన చర్యలు తప్పవు

మునుగోడు : ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అక్రమ కట్టడాలు కట్టినవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 10లో ప్రభుత్వ భూమిని దాదాపు 20 మందికిపైగా అక్రమించి ఎకరం భూమిలో తాత్కాలిక కట్టడాలు కట్టారు. సోమవారం స్థానిక ఎస్ఐ డి. సతీష్‌రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి, సర్పంచ్ మిర్యాల వెంకన్నలతో కలిసి తహసీల్దార్ ఆయా కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఒకటి, రెండు రోజుల్లో కబ్జాదారులు తమ అక్రమ కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించుకుని కబ్జా చేసిన భూమిని తమకు అప్పగించాలని సూచించారు. లేని పక్షంలో పోలీసు కేసులు నమోదు చేయిస్తామన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ



కబ్జాకు గురైన భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎస్ఐ

భూమిని సర్వే చేయించి భూమి చుట్టూ గ్రామ పంచాయతీ ద్వారా ఫెన్సింగ్ ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆయన వెంట ఎంపీటీసీలు బొడ్డు శ్రావణి నాగరాజుగౌడ్, ఈద నిర్మలశతర్ బాబు, ఆర్ఐ దుర్గామల్లేశ్వరి తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చిట్యాల : మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన మూడుదుడ్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు అతడితో కలిసి చదువుకున్న ఆ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ 2006–07 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులతోపాటు ఆనాడు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు సేకరించిన లక్ష రూపాయలను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా 2004–05 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.పదిహేడు వేలు, చిట్యాలలోని సాయిభారతి జూనియర్ కాలేజీకి చెందిన 2007–09 ఇంటర్ బ్యాచ్ విద్యార్థుల తరఫున కన్నెబోయిన లింగస్వామి రూ.యాభై వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్, ఆదిమల్ల వెంకటరాజు, పూర్వ విద్యార్థులు గోలకొండ విజయ్‌కుమార్, కొండకింది వేణుగోపాల్‌రెడ్డి, ఉస్కిళ్ళ నాగరాజు, విజయ్, జల్లెల నాగరాజు, ఉయ్యాల నాగరాజు, ఇసాక్, బ్రహ్మచారి, శ్రవణ్, శ్రీకాంత్, కృష్ణ పాల్గొన్నారు.

13న హైవే దిగ్బంధం

కేతేపల్లి : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 13న చేపట్టబోయే 65 నంబరు జాతీయ రహదారి దిగ్బంధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరు సోమన్నమాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని బండపాలెం గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని చెప్పిన బీజేపీ, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో వంగూరి రాము, వంగూరి ప్రసాద్, నర్సింహ, కృష్ణ, జానయ్య, శ్రీను, నరేష్, మాచర్ల కిరణ్, ఇరుగు నాగేంద్రబాబు, వంగూరి సైదులు, నాగయ్య, మాతంగి ప్రవీణ్, జిల్లా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

శాలిగౌరారం : జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ (ఎన్‌హెచ్ఆర్సీ) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఔట్ పేషంట్లకు, వృద్ధులకు, అనాథలకు, సంచార జాతులవారికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. మండలంలోని ఎన్‌జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు వీపూరి పరాంకుశం తన కుమార్తె విద్యాభారతి, నిమ్మల వంశీ జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్, ఎన్‌హెచ్ఆర్సీ మండల కమిటీ అధ్యక్షుడు అల్లే రాములు, ప్రధాన కార్యదర్శి సిలివేరి కిరణ్‌కుమార్, కమిటీ ప్రతినిధులు దేవచిత్తం, రామచంద్రరాజు, వేముల భరత్, సత్యం, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

రామగిరి(నల్లగొండ) : పట్టణంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాలను మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి సోమవారం తనిఖీ చేశారు. పట్టణంలోని 5వ వార్డు మహిళా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం ముగియనుండడంతో డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజా, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మంగారి కల్యాణం

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని పగిడిమర్రిలో సోమవారం బ్రహ్మంగారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నల్లగొండ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ చకిలం అనిల్‌కుమార్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల నివాసాలకు వెళ్లి సన్మానించారు. గోలి నర్సిరెడ్డి, రామలింగయ్య, రవీందర్, జగాల్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



కల్యాణం తిలకిస్తున్న చకిలం అనిల్‌కుమార్

కనులపండువగా గంగాభవాని ఉత్సవాలు


కేతేపల్లి : మండలంలోని ఉప్పలపహాడ్ సమీపంలో మూసీ నది వెంట ఉన్న గంగమ్మ తల్లి జాతర సోమవారం జనసందోహం మధ్య కనులపండువగా సాగింది. సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న దురాజ్‌పల్లి పెద్ద గట్టు జాతరకు వెళ్లిన జనమంతా అక్కడ మొక్కులు తీర్చుకుని తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో మూసీ నదిలో ఉన్న గంగమ్మ తల్లి వద్ద ఒకరోజు నిద్ర చేసి తల్లికి బోనాలతోపాటు జంతువులను బలివ్వడం ఆనవాయితీ. మూడు రోజుల పాటు కొనసాగే ఈ జాతరకు పెద్ద గట్టు జాతరలో పాల్గొన్న భక్తులు సోమవారం ఉప్పలపహాడ్ సమీపంలోని మూసీ నది వద్దకు చేరుకున్నారు. దీంతో టేకుమట్ల బ్రిడ్జి, ఉప్పలపహాడ్ సమీపంలోని మూసీ నది ప్రాంగణమంతా జనసంద్రంగా మారింది. యాదవులు సంప్రదాయం ప్రకారం డోలు తాళాలతో ఓ లింగా.. ఓ లింగా అంటూ చిందులు వేయడంతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బోనం వం



ఆలయం వద్దకు చేరుకుంటున్న భక్తులు

డే పాలు, పెరుగు, బియ్యం, పసుపు కుంకుమ వంటి నవ ధాన్యాలున్న గంపలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. నదిలో వెలసిన గంగమ్మ తల్లికి దప్పుచప్పుళ్లు, నృత్యాలతో కత్తులు, బోనాలు సమర్పించి జంతు బలులిచ్చారు. నదిలో రాతిబండపై వెలసిన గంగాభవాని తల్లి, శ్రీవేంకటేశ్వర స్వామి, రామచంద్ర స్వామి, సీతమ్మలను దర్శించుకుని పునీతులయ్యారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



ధర్నా చేస్తున్న కార్మికులు

నల్లగొండ రూరల్ : మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు స్థానిక సీఐటీయూ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇళ్లు నిర్మించి మున్సిపల్ క్వార్టర్స్‌గా గుర్తించాలన్నారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పి, నేడు రూ.3 లక్షలు ప్రకటించడం విడ్డూరమన్నారు. అనంతరం తహసీల్దార్ మందడి నాగార్జునరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు సలీం, దండెంపల్లి సత్తయ్యగౌడ్, అద్దంకి నర్సింహ, సత్యనారాయణ, లింగయ్య, సావిత్రమ్మ, ఎల్లమ్మ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల బీఆర్ఎస్ నాయకుడు, సింగిల్‌విండో డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులు రూపొందించిన బీఆర్ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్ సోమవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచులు వీరమళ్ళ శ్రీశైలం, ఇడెం రోజా, ఎంపీటీసీలు అవ్వారి గీతాశ్రీనివాసులు, గొరిగే సత్తయ్య, కర్నాటి అశోక్, చిలుకూరి అంజయ్య, హనుమంతు, బాలం నర్సింహ, మాదగాని సత్తయ్య, అయోధ్య, మహేష్, గజవెల్లి లక్ష్మ య్య పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల